


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 26-05-2024 సంపుటి : 06 సంచిక : 253 పేజీలు : 8 వెల : రూ 3-00




**6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు**
**మొత్తం ని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్**
**ఓటేసిన రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులు**



న్యూఢిల్లీ,మే25 ( విభారె) : లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ఓ టర్లు మెల్లగా క్యూలకు చేరారు. దీంతో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తుతున్నారు. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ చేపట్టారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్ర 5 గంటల వరకు కొనసాగనుంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. ఉదయం పోలింగ్ ప్రారంభానికి ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరారు. సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు.దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన భార్య సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బిజెపి లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తన భార్య సుదేశ్ ధన్‌ఖర్‌తో కలిసి ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా ఓటువేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ, ప్రియాంక పిల్లలు రైహాన్ రాజీవ్ వాద్రా, మిరయా వాద్రా, ఢిల్లీ మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఢిల్లీలో ఓటు వేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. గవర్నర్ రాధాకృష్ణన్ క్యూలైన్‌లో వచ్చి ఓటు వేశారు.


## కాంబోడియాలో చిక్కుకున్న తెలుగువారు

**సైబర్ నేరస్థుల ఉచ్చు నుంచి కాపాడాలి**
**కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి**



అమరావతి,మే25( విభారె) : కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడాలని టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మానవ అక్రమ రవాణాకు ఏపీ కేంద్రంగా మారడం ఆందోళనకరమని ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 150మందిని స్వదేశానికి తీసుకొచ్చేలా సహాయపడాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల పేరుతో రాష్ట్ర యువతను అక్రమంగా కాంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి నెట్టారన్నారు. యువతను నాశనం చేస్తున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యువత ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాకపోవడంతో నిరాశలో కూరుకుపోతున్నారు. ఇదే అదునుగా మంచి జీతం, విదేశాల్లో ఉద్యోగాలంటూ కొంతమంది మోసాలకు పాల్పడుతున్నారు. ఇదే తరహాలో కాంబోడియా సైబర్ నేరగాళ్ల వలకు దేశ యువత చిక్కారు. సుమారు 5వేల మంది యువత వారి చేతిలో చిక్కినట్లు తెలుస్తోంది. అందులో 150మంది తెలుగు యువత ఉన్నారు. నిరుద్యోగులను కాంబోడియా తీసుకువెళ్లిన ఏజెంట్లు వారిని సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. వారిని బందీలుగా చేసుకుని చిత్రహింసలకు గురిచేస్తూ వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారు. నేరాలకు పాల్పడకపోతే ఆహారం, మంచి నీళ్లు ఇవ్వకుండా చీకటి గదిలో బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. త్వరితగతిన చర్యలు చేపట్టి బాధితులను త్వరగా స్వదేశానికి తరలించాలని ఎక్స్ వేదికగా చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

## రెమాల్ తుఫాను పశ్చిమ బెంగాల్‌ను తాకొచ్చు




న్యూఢిల్లీ:మే25 ( విభారె) తుఫాను రెమాల్ 110-120 కిమీ. వేగంతో గాలులను, గంటకు 135 కిమీ వేగంతో పెను గాలులను సృష్టించగలదని అంచనా. ఇది ఉష్ణమండల తుఫాను. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఔఆఓం) తుఫానులను విస్తృతంగా రెండు వర్గాలుగా వర్గీకరిస్తుంది: 1)ఉష్ణమండల తుఫానులు, 2)ఉష్ణమండల తుఫానులు.భారత వాతావరణ శాఖ శుక్రవారం (మే 24) ప్రకటన ప్రకారం, మే 26 సాయంత్రం 6 గంటలకు రెమాల్ తుఫాను పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపం , బంగ్లాదేశ్‌లోని ఖేపుపరా మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఈ తుఫాను కారణంగా మే 26, మే 27 తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ, ఉత్తర 24 పరగణాలు, పుర్బా మేదినీపూర్, కోల్‌కతా, హౌరా, హుగ్లీ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది మే 26 , 27 తేదీలలో ఉత్తర ఒడిశాపై కూడా ప్రభావం చూపనుంది. మే 27-28 తేదీలలో ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను అతి భారీ వర్షపాతం తాకవచ్చు. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ్ మెదినీపూర్, పుర్బా బర్ధమాన్, నదియా జిల్లాల్లో మే 26, 27 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది.నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తుఫానులను విస్తృతంగా రెండు వర్గాలుగా విభజించింది: 1)అతి ఉష్ణమండల తుఫానులు , 2)ఉష్ణమండల తుఫానులుతుఫాను అనేది అల్పపీడన ప్రాంతం యొక్క కేంద్రం చుట్టూ తిరిగే గాలి యొక్క పెద్ద-స్థాయి వ్యవస్థ.ఇది సాధారణంగా తీవ్ర తుఫానులు , విపరీత వాతావరణంతో కూడి ఉంటుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం, ఉత్తర అర్ధగోళంలో అపసవ్య దిశలో, దక్షిణ అర్ధగోళంలో సవ్యదిశలో తిరిగే సుడి గాలుల ద్వారా తుఫాను వర్గీకరించబడుతుంది. ఉష్ణమండల తుఫానులు వాటి స్థానం, బలాన్ని బట్టి వేర్వేరు పేర్లను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, వాటిని కరేబియన్ సముద్రం, గల్ఫ్ ఆఫ్ మెక్సికో, ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రం , తూర్పు , మధ్య ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో 'హరికేన్'లుగా పిలుస్తారు. పశ్చిమ ఉత్తర పసిఫిక్‌లో వాటిని 'టైఫూన్'లు అంటారు.

# ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు

**తరవాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు**
**ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోడీ విమర్శలు**





పట్నా,మే25 ( విభారె) : లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గే ను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు.

# సంపాదకీయం

ఆదివారం 26-05-2024

## ఇద్దరు ఎంపీల విషయంలో ఏం జరిగింది.....

ఏ రాజకీయ పార్టీ వ్యవహారాలైనా ప్రజల పరిశీలనలోకి వచ్చాక దాపరికంతో ఉండకూడదు. ఒక వ్యక్తి దుష్ప్రవర్తన పై చర్య తీసుకుంటానని వాగ్దానం చేసి, అతనితో కలిసి ఎన్నికల ర్యాలీకి వెళుతున్నట్లు కనిపిస్తే.. అతనిపై వచ్చిన ఆరోపణలను మీరు ఎంత తీవ్రంగా పరిగణిస్తారో ప్రజలకు అర్థమైపోతుంది. ఇలాగే వ్యవహరిస్తే ఇకపై నేతలు బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత గురించి వాగ్దానాలు చేయలేరు. మహిళలపై వేధింపులు వంటివి బయటపడినప్పుడు ప్రతి రాజకీయ పార్టీ ఇతర పార్టీలపై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బాధిత మహిళలు న్యాయం కోసం ఎక్కడికెళ్లాలి? ఎన్నికల్లో పార్టీల తలరాతలను మార్చివేసే శక్తి మహిళలకు ఉందని గ్రహిస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు ఇలాంటి సున్నిత విషయాల్లో నిజాయితీని ప్రదర్శించడం లేదు. ఒకటి మాత్రం నిజం. ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ ఆ రోజు ఏమి జరిగిందో మనకు అసలు నిజం ఎప్పటికీ తెలియకపోవచ్చు. ఇది పార్టీకి మాత్రమే కాదు... ప్రజా జీవితంలో సురక్షితంగా ఉండే హక్కు తమకు ఉందని నమ్మే మహిళలకు కోల్పోయిన అవకాశంగానే చెప్పాల్సి ఉంటుంది. ఢిల్లీలో స్వాతిమలివాల్‌పై దాడి జరిగితే మనకెందుకులే అని మనలో చాలా మంది అనుకోవచ్చు.. కానీ ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఏ మహిళపై ఐనా, ఎంపీపై ఐనా, పార్టీ సభ్యురాలి పైన ఐనా సరే... దాడి జరిగితే.. అది అంతర్గతంగా పరిష్కరించుకునే వ్యక్తిగత విషయం కాదు. కుటుంబ పెద్దలు అడుగుపెట్టి సామరస్యంగా పరిష్కరించే చిన్న విషయం కూడా కాదు. ఇందులో రాజ్యాంగపరమైన అధికారాలు.. స్త్రీల గౌరవం దాగి ఉంది. సాధారణ పౌరుడి తరఫున నిలబడతామని ప్రకటించిన ఆప్ పార్టీ నుండి ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసంలో ఏం జరిగింది? స్వాతి మలివాల్‌పై కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేశారా? లేదా అన్న విషయంలో ఎవరికి నిజం తెలియని పరిస్థితి నెలకొంది. భారతదేశంలోని ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు హింసకు గురవుతున్నారు. ఈ గణాంకం స్వాతి మలివాల్‌కి తెలిసే ఉంటుంది. స్వయంగా తనపైనే దాడి జరిగినందున ఈ అంశంపై జాతీయ పార్టీగా ఆప్ 'దుష్ప్రవర్తన' గురించి ఆమె మరింత స్పష్టంగా చెప్పాలి. ఇలా చెప్పడం వల్ల బాధిత మహిళలందరికీ సందేశం చేరుతుంది. అన్ని పార్టీలకూ కనువిప్పు కలుగుతుంది. లిక్కర్ దందా కేసులో అరెస్టై బెయిల్‌పై జైలు నుంచి బయటికొచ్చిన కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. మే 13 సోమవారం ఉదయం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం ఉన్న ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌కు వచ్చారు. ఆమె సీఎం డ్రాయింగ్ రూమ్‌లో అధినేతను కలవడానికి వేచి ఉండగా, ముఖ్యమంత్రి సహాయకుడు బిభవ్ కుమార్ ఉన్నట్టుండి అక్కడికి వచ్చి ఆమె ముఖం, ఛాతీ, కడుపుపై పలుసార్లు చెప్పుతో కొట్టాడు. ఈ సంఘటన ఆలస్యంగా బయటకు వచ్చింది. దాడి జరిగిన రోజు నుంచి మూడు రోజుల తర్వాత పోలీసులకు మాలివాల్ చేసిన వాంగ్మూలం ప్రకారం, కుమార్ తన శరీరం దిగువ భాగంపై నిష్కారణంగా తన్నాడని ఆరోపించారు. అయితే ఈ అంశంపై మరో ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్, విలేకరుల సమావేశంలో.. మలివాల్‌తో బిభవ్ కుమార్ అసభ్యంగా ప్రవర్తించాడని అంగీకరించారు. ముఖ్యమంత్రికి ఈ ఘటన గురించి తెలుసునని, ఆయనే చర్య తీసుకుంటారని చెప్పారు. కానీ కేజ్రీవాల్ ఈ ఘటనపై సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. ఇది జరిగిన కొద్ది గంటల్లోనే మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించిన 52 సెకన్ల వీడియో వైరల్‌గా మారింది. అందులో కేజ్రీవాల్ ఇంటి నుంచి వెళ్లిపోవాలని కోరిన సెక్యూరిటీ యూనిఫాంలో ఉన్న పురుషులతో మలివాల్ వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది. దీనిపై స్పందిస్తూ నేను పోలీసులకు ఫోన్ చేశానని, ఉద్యోగాలు పోగొట్టుకుంటారని బెదిరించానని, ఈ మొత్తం వ్యవహారంలో చాలా ప్రశాంతంగా వ్యవహరించానని మలివాల్ చెబుతున్నారు. ఆ తర్వాత బిభవ్ కుమార్‌ని అరెస్టు చేశారు. అటు ఆప్ ఈ విషయంలో పూర్తి వ్యతిరేకంగా స్పందించింది. బీజేపీ కోరిక మేరకు మలివాల్ తమ పార్టీపై బురదజల్లుతున్నారని పేర్కొంది. బిభవ్ కుమార్ మలివాల్‌తో 'అసభ్యంగా ప్రవర్తించాడని' సంజయ్ సింగ్ చెప్పినప్పుడు దాని అర్థం ఏమిటి? దాడి జరిగినట్టే కదా..! మహిళా ఎంపీపై దాడి జరగడం చిన్న విషయం కాదు. కుటుంబ పెద్ద పంచాయితీ ద్వారా సమస్యను పరిష్కరించే చిల్లర విషయం అంత కంటే కాదు. దీంట్లో రాజ్యాంగపరంగా చట్టసభ సభ్యురాలి గౌరవాన్ని కాపాడే అంశం ఉంది. బిభవ్ తప్పు చేశాడని ముందుగా అంగీకరించి.. ఆ తర్వాత దానికి విరుద్ధంగా ప్రకటిస్తే పార్టీ విశ్వసనీయతపై సందేహించే పరిస్థితి ఏర్పడుతుంది. అయితే, ఇక్కడ దాడికి గురైన మలివాల్ అయిదు రోజుల తర్వాత తన వైద్య పరీక్షను ఎందుకు ఆలస్యంగా చేయించుకున్నారనేది మరో ప్రశ్న.. ఎదురవుతోందిదాడి ఆరోపణలపై పార్టీలు ఎలా స్పందిస్తాయనే నేతలు వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు ఆరోపణలపై చోటు చేసుకున్న మలుపులు ఎవరినైనాగ్భ్రాంతికి గురిచేస్తాయి. ఇది ఒక స్టింగ్ ఆపరేషనా? నిజంగానే లైంగిక వేధింపు జరిగిందా? ఒక బాధిత మహిళ తన తొలి ప్రకటనను ఎందుకు వెనక్కి తీసుకుంది అనేది చెప్పడం కష్టంగా మారింది. సీబీఐ, పోలీసులతో సహా సకల ఏజెన్సీలు రాజకీయాకరణకు గురయ్యాయి. కాబట్టి ప్రతి దర్యాప్తులోనూ విశ్వసనీయత లోపిస్తోంది. కర్ణాటకలో జేడీ(ఎస్)కి చెందిన ప్రజ్వల్ రేవణ్ణ చిత్రీకరించినట్లు చెబుతున్న దాదాపు 3,000 వీడియోలు ఆ రాష్ట్రంలో సంచలనం కలిగించాయి.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్




## సోషల్ మీడియా వార్

హైదరాబాద్, మే 25తెలంగాణ రాజకీయాలు జోరు తగ్గట్లేదు. ఫీల్డ్ లో కన్నా ఆన్ లైన్లోనే అసలు రాజకీయం నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో లీడర్లు అంతా రిలాక్స్ అయ్యారు. కానీ సోషల్ మీడియాలో మాత్రం నిరంతరం పోరాటం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలపై వరుసగా కేసులు నమోదుతున్నాయి. పేక్ ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు ఫిర్యాదు చేయడం ,కేసులు పెట్టడం కామన్ గా మారిపోయింది. ఇలా కేసులు పెట్టడం ఏమిటని .. అలాంటి కేసులు పెట్టాల్సి వస్తే ఎక్కువగా సీఎం రేవంత్ రెడ్డి మీదనే పెట్టాల్సి వస్తుందని కేటీఆర్ ఆవేశంగా స్పందిస్తున్నారు. కేసులు పెడుతున్న వారిని కోర్టుకీడుస్తామని హెచ్చరిస్తున్నారు. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేమని న్యాయపరమైన పోరాటాలు తప్ప.. మరో ఆప్షన్ ఉండదని కేటీఆర్ కూడా తెలుసు. అయినా తాము అండగా ఉంటామని క్యాడర్ కు నమ్మకం కలిగించేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అనుకోవాలి. కానీ బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదవుతున్న కేసులు అత్యధిక ఫేక్ పోస్టుల కారణంగానే. కానీ వాటి నియంత్రణపై మాత్రం పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఉస్మానియా ఆస్పత్రిలో కరెంట్ పోయిందని.. ఇదేంపాలన అని విమర్శిస్తూ ఓ సోషల్ మీడియా కార్యకర్త పోస్టులు వైరల్ చేశారు. దానికో వీడియో ఎటాచ్ చేశారు. ఆ వీడియో సోర్స్ చూస్తే ఏడేళ్ల కిందటిదని తేలింది. దీంతో ఉస్మానియా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలువురు బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. తాజాగా ఆర్టీసీ లోగో విషయంలోనూ అదే చేశారు. అధికారికం కాని లోగోను క్రియేట్ చేయడమే కాకుండా ...తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టేలా.. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయాలన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు పోస్టులు వైరల్ చేశారు. నిజానికి పేరు మార్చే కానీ లోగో ఇంకా ఫైనల్ చేయలేదని ఆర్టీసీ ఎండీ ప్రకటించాల్సి వచ్చింది. ఈ విషయంలోనూ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇవి గత రెండు, మూడు రోజుల్లో జరిగినవి. గతంలో ఉస్మానియా యూనివర్సిటీ ఫేక్ సర్క్యులర్ కేసులో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జైలుకు కూడా వెళ్లారు. అయినా బీఆర్ఎస్ వైపు నుంచి ఫేక్ పోస్టులు మాత్రం ఆగడం లేదు. ప్రతీ అంశాన్ని ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ముడిపెట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎక్కువగా ఉంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు రగిలిపోతున్నాయి. పవర్ చేతిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వాటిని సహిస్తే.. ఇంకా ఎక్కువగా బట్ట కాల్చి మీద వేస్తారని కేసులు పెట్టు?కంటూ పోతోంది. లంగాణ ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలన్నది బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం. అయితే ఇది సోషల్ మీడియా పోస్టుల ద్వారానే సాధ్యమవుతుందన్నట్లుగా విశ్వాసం చూపిస్తున్నారు. ప్రతి విషయానికి రేవంత్ రెడ్డితో ముడి పెట్టడం.. తెలంగాణకు ఏదో అయిపోయిదన్నట్లుగా ప్రచారం చేస్తూండటం ఎబ్బెట్టుగా మారింది. బీఆర్ఎస్ ప్రజలు కనీస అవసరాలకు నోచుకోవడం లేదని బీఆర్ఎస్ అధికారంలో లేకపోవడం వల్ల తీవ్ర దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నారని వారిని గట్టున పడేయాలంటే మళ్లీ అర్జంట్‌గా బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. ఇందు కోసం ఎక్కువగా ఫేక్ పోస్టులపైనే ఆధారపడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోయిన తర్వాత కూడా ఇంతగా ఎందుకు బీఆర్ఎస్ కంగారు పడుతుందోనని రాజకీయవర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చే?సతున్నాయి. రియాలిటీ అంశాలపై దృష్టి సారించాలన్న సూచనలు వస్తున్నాయి. అయితే ఈ విషయంలో కేటీఆర్ కాంగ్రెస్ పై ఎదురుదాడి చేస్తున్నారు. గతంలో మీరు చేయలేదా అని ప్రశ్నిస్తున్నారు. రేవంత్ ఒక సిగ్గులేని అబద్ధాన్ని క్రియేట్ చేశారు. నా బంధువుకు రూ.10 వేల కోట్ల కొవిడ్ డ్రగ్ కాంట్రాక్టు ప్రభుత్వం నుంచి వచ్చిందని ప్రచారం చేశారు. ఇదే సేమ్ జోకర్ మరో ఫేక్ కథనం క్రియేట్ చేశారు. తెలంగాణ సచివాలయం కింద ఉన్న నిజాం నిధులను కాజేయడం కోసం ఆ భవనాల్ని కూల్చేస్తున్నామని ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి ఫేక్ వీడియోని వైరల్ చేశారు. ఒక ముఖ్యమంత్రిగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీ ఇచ్చిందంటూ ఒక ఫేక్ సర్క్యులర్ ను పోస్ట్ చేశారు. ఇలాంటి నకిలీ వార్తల్ని ప్రచారం చేసే వ్యక్తిని ఎందుకు జైల్లో పెట్టరు అని సోషల్ మీడియాలో ప్రశ్నించారు. నిజానికి ఫేక్ ప్రచారాలు చేశారని.. వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించారని రేవంత్ రెడ్డిని పలుమార్లు అరెస్టు చేశారు కూడా జన్వాడ ఫామ్ హౌస్ వివరాలుబయట పెట్టినప్పుడు అరెస్ట్ చేసి చాలా రోజులు జైల్లో ఉంచారు. అయితే రాజకీయ ఆరోపణలు చేయడానికి ప్రభుత్వంపై ఫేక్ న్యూస్‌లతో విరుచుకుపడటానికి చాలా తేడా ఉంటుందని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగున్నరేళ్ల గడువు ఉంది. అద్భుతం జరిగితే తప్ప కాంగ్రెస్ సర్కార్ కు వచ్చిన నష్టం లేదు. బీఆర్ఎస్ కూడా ఇప్పటికిప్పుడు చేయగలిగిందేమీ లేదు. కాంగ్రెస్ పై ఇన్‌స్టంట్‌గా ప్రజా వ్యతిరేకత పెంచాలన్న తాపత్రాయన్ని మానుకుని కాంగ్రెస్ పార్టీ కి కొంత సమయం ఇచ్చి.. ఆ తర్వాత పోరాటం చేస్తే.. ప్రజలకు నమ్మకం పెరిగే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వంపై పోరాటం పేరుతో ఫేక్ ప్రచారంతో విరుచుకుపడితే క్యాడర్ కేసుల్లో ఇరుక్కోవడం తప్ప పెద్దగా ప్రయోజనం ఉందన్న అభిప్రాయం ఉంది. ప్రతిపక్ష పార్టీగా నిజమైన ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారా.. లేకపోతే ఇలా ఫేక్ న్యూస్ తో రాజకీయం చేస్తారా అన్నదానిపైనే ఆ పార్టీ గమనం ఆధారపడి ఉంటుందని రాజకీయవర్గాలు చెబుతున్నాయి.

## ప్రతీ ఒక్కరు ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలి? నటుడు శ్రీకాంత్



హైదరాబాద్,నిత్యం తీసుకునే ఆహారంలో వ్యాయామం చేస్తున్నవారు, ప్రొఫెషనల్స్ మాత్రమే కాకుండా ప్రతీ ఒక్కరు ప్రొటీన్ ఫుడ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సినీ నటుడు, హీరో శ్రీకాంత్ అన్నారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో ఫిట్నెస్ రివైవల్ అధినేత, సెలబ్రిటీ ఫిట్నెస్ ట్రైనర్ వెంకట్, ప్రముఖ వైద్యుడు అమర్నాథ్ సంయుక్తంగా రూపొందించిన జాయింట్ న్యూట్రిషియన్ ఉత్పతుల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఫిట్గా ఉండటానికి ప్రతీ ఒక్కరు ప్రయత్నిస్తున్నారని ఆ ప్రయాణంలో మంచి ప్రొటీన్ ఉన్న ఫుడ్ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలని అన్నారు. మార్కెట్లో ఎన్నో ప్రొటీన్లు ఉంటాయని కానీ మేం తయారు చేసిన ప్రొటీన్ ఫుడ్లో ఆయుర్వేద పదార్థాలు వినియోగించామని, అశ్వగంధ, అర్జునతో పాటు పలు కీలక పదార్థాలు వినియోగించినట్లు ఫిట్నెస్ రివైవల్ అధినేత వెంకట్ అన్నారు. డాక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తీసుకునే ఆహారంలో 50 నుంచి 60 గ్రాముల ప్రొటీన్ అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ హెబ్బాపటేల్, ప్రముఖ నిర్మాత ఏఎంరత్నం, నటులు బాలాదిత్య, శ్రవణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## 2 రోజులు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

హైదరాబాద్, మే 25జంట నగరాల్లో నివసిస్తున్న వారికి మెట్రో కన్నా ముందు నుంచి ఎంఎంటీఎస్ మెరుగైన సేవలు అందిస్తూ వస్తోంది. మెట్రోలు అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు డిమాండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. మెట్రో రైలు లేని ప్రాంతాల్లో ఎంఎంటీఎస్‌లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. పైగా మెట్రోతో పోలిస్తే.. వీటి ఛార్జీలు చాలా కూడా తక్కువే. ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు, సాఫ్ట్ వేర్ ఎంప్లాయిస్, స్టూడెంట్స్, కూలీలు ఇలా నిత్యం చాలా మంది ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. వారందరికీ దక్షిణ మధ్య రైల్వే కీలక సూచన అందించింది. ఈనెల 25, 26 తేదీల్లో పలు ఎంఎంటీఎస్ రైళ్లు, 4 డెమూ సర్వీసులు రద్దు చేస్తున్నట్లు రైల్వే సంస్థ ప్రకటించింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీల (ఈూః)ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్-ఫలక్‌నుమా, మేడ్చల్-సికింద్రాబాద్, లింగంపల్లి-మేడ్చల్, హైదరాబాద్-మేడ్చల్ మధ్య ప్రయాణికులకు నిత్యం సేవలందించే 22 ఎంఎంటీఎస్ సర్వీసులను క్యాన్సిల్ చేస్తున్నట్లు చీఫ్ పీఆర్వో సీహెచ్.రాకేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు సిద్దిపేట-సికింద్రాబాద్ మధ్య సర్వీసులను అందించే నాలుగు డెమూ రైళ్ల రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని రైళ్లను రెండు రోజుల పాటు, మరికొన్ని రైళ్లను ఒక్కరోజు పాటు సర్వీసులు క్యాన్సిల్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## తెలుగు నటీనటులకు నార్కో టెస్టులు

హైదరాబాద్ , మే 25బెంగళూరు రేవ్ పార్టీ డ్రగ్స్ కేసు టాలీవుడ్‌లో అలజడి రేపుతుంది. ఇప్పటికే డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడ్డ 86 మందిలో అత్యధికంగా తెలుగు వారే ఉండటం, అందులోను సినిమా ఇండస్ట్రీ వారు ఎక్కువగా ఉండటంతో సాధారణంగానే ఈ కేసుపై ఇండస్ట్రీ సైతం కన్నేసి ఉంచింది. అయితే ఈసారి ఇండస్ట్రీ డ్రగ్స్ లింకులు బెంగళూరు వరకు వెళ్ళాయని అనుమానిస్తున్నారు. రాష్ట్ర పోలీసులు కూడా బెంగుళూరు పార్టీని చాలా సీరియస్‌గా గమనిస్తున్నారు. బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంలో పోలీసుల నెక్ట్స్ స్టెప్ చాలా కీలకంగా మారనుంది. సాధారణంగా మన దగ్గర డ్రగ్స్ కేసులలో ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే వారిని బాధితులుగా మాత్రమే పరిగణిస్తారు. కానీ బెంగళూరు లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన సినిమా తారలను ఆ రాష్ట్ర పోలీసులు గతంలో ఎన్నోసార్లు అరెస్టులు చేసిన దాకాలు కూడా ఉన్నాయి. మరి బెంగళూరు ఫామ్ హౌస్ కేసులో పోలీసులు ఎలా ముందుకు వెళ్తారో చూడాల్సి ఉంది. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన కోసం ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది. ఇండస్ట్రీ పేర్లు ఎప్పుడు తెరమీదకి వచ్చినా, వారికి కేవలం నోటీసుల వరకు మాత్రమే విచారణ పరిమితం అవుతుంది. డ్రగ్స్ కేసులలో చట్టంలో ఉన్న కొన్ని లొసుగులు కూడా నిందితులకు సానుకూలంగా మారుతున్నాయి. డ్రగ్స్ కేసులలో శిక్ష పడటం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అటు ప్రభుత్వం కానీ ఇటు పోలీసులు కానీ అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇండస్ట్రీ పేరు వచ్చిన ప్రతిసారీ తూతూ మంత్రంగా జరిగే విచారణలు కాకుండా చాలా పగడ్బందీగా చర్యలు చేపట్టాల్సిందే..!ఇండస్ట్రీకి డ్రగ్స్ కొత్త కాకపోయినప్పటికీ, మన ఇండస్ట్రీ పరువును పక్క రాష్ట్రాల్లో తీయడం ఒకరకంగా ఇండస్ట్రీకి పెద్ద మచ్చ లాంటిదే. మన రాష్ట్రంలో డ్రగ్స్ కేసులలో సినీ తారలు ఇరుక్కున్నప్పుడు ఉండే హడావిడి ఆ తర్వాత కనిపించదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీలో సినీ తారలు దొరికిన వారి శాంపుల్స్ సేకరణ, ఆ తర్వాత పాజిటివ్ వస్తే నోటీసులు, మళ్లీ విచారణ పేరుతో కాలయాపన తప్పా, ఇప్పటివరకు డ్రగ్స్ తీసుకున్నట్టు కోర్టులలో రుజువు చేయలేకపోయారన్న అపవాదు ఉంది. 2017 టాలీవుడ్ డ్రగ్స్ కేస్ తో పాటు గుడి మల్కాపూర్ డ్రగ్స్ కేస్ ఆ తర్వాత వచ్చిన రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేస్, ఈ విధంగా పలు కేసుల్లో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన తారల పేర్లు బయట పడుతూ వచ్చాయి. కానీ ఇన్ని కేసుల్లో ఒక్క సినీ సెలబ్రిటీ కూడా జైలు పాలైన సందర్భాలు లేవన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు కేసు నమోదు అయింది బెంగళూరులో కాబట్టి ఒకసారిగా సినీ ఇండస్ట్రీ కూడా అలర్ట్ అయింది.. బెంగళూరు పోలీసులు నటి హేమతో పాటు ఇండస్ట్రీకి సంబంధించిన మరికొందరికి నోటీసులు ఇవ్వనున్నారు. నోటీసులు అందుకున్న వారు తప్పనిసరిగా బెంగళూరుకు వెళ్లి పోలీస్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇదే ఇండస్ట్రీ వర్గలో హాట్ టాపిక్ గా మారింది. ఒకవేళ హేమ పోలిసుల విచారణ హాజరైతే, ఆమె ఎలాంటి విషయాలు బయటపెడుతుందనే దానిపై జోరుగా చర్చించుకుంటున్నారు. ఎందుకంటే ఇండస్ట్రీలో పార్టీ కల్చర్ వెరీ కామన్. అయితే కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొందరికి పార్టీల్లో డ్రగ్స్ అలవాటు అవుతుంటుంది. మరి హేమా వ్యవహారంలో ఎవరు ఆమెకు డ్రగ్స్ అలవాటు చేశారు..? ఎప్పటి నుండి డ్రగ్స్ తీసుకుంటుంది..? ఈమె బ్యాచ్ లో ఉన్నది ఎవరు..? ఇలా అనేక విషయాలను బెంగుళూరు పోలీసులు కూపీ లాగనున్నట్లు తెలుస్తోంది. దీంతో హేమ విచారణపై ఫోకస్ పెట్టారట పలువురు కన్న్యామర్లు.బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంపై తెలంగాణ నార్కోటిక్ పోలీసులు సైతం దృష్టి సారించారు. సాధారణంగా తెలంగాణలో నార్కోటిక్ ఎన్‌పోర్స్‌మెంట్ వింగ్ ఏర్పడిన తర్వాత ఎక్కడ డ్రగ్స్ మూలాలు దొరికినా, వెంటనే వాటిని ధ్వంసం చేస్తున్నారు.

## కొచ్చి టూ ఇరాన్... వయా హైదరాబాద్

హైదరాబాద్. మే 25, కొచ్చీలో కిడ్నీ ఇచ్చిన ఓ యువకుడు మృతి చెందడంతో విషయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లయింట్ తో తీగ లాగితే? హైదరాబాద్ లో డొంక కదిలింది. కేరళ, హైదరాబాద్ కేంద్రంగా కొన్ని ముఠాలు ఈ దందా చేస్తున్నట్లు తేలింది. ఈ ముఠాలను నడిపించే మాస్టర్ మైండ్ హైదరాబాద్‌కు చెందిన వైద్యుడని తేలింది. కిడ్నీ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరిపిన పోలీసులకు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. అసలు అంతర్జాతీయ కిడ్నీ రాకెట్‌కు సూత్రధారి హైదరాబాద్ కు చెందిన వైద్యుడేనా..? అతనికి సహకరించిన ముఠా సభ్యులు ఎవ్వరు..? కేరళాలో వెలుగులోకి వచ్చిన కిడ్నీ రాకెట్ కు హైదరాబాద్ లింక్స్ ఎంటీ..? ఎలా బయటపడ్డాయి..? అసలు ఈ కిడ్నీ రాకుట్ ముఠా సభ్యులు ఎలా మానిటరింగ్ చేసి ఈ ఆపరేషన్ చేశారు..? అనే కోణాల్లో విచారణ చేపట్టారు పోలీసులు. పేద యువకులను ఈ ముఠా గుర్తిస్తుంది. హైదరాబాద్, బెంగళూరు కు చెందిన పేద యువకులకు డబ్బు ఆశ చూపి ఇరాన్ తీసుకెళ్లి కిడ్నీలను అమ్మేస్తోందీ ముఠా. ఈ డేంజరస్ కిడ్నీ సెల్లింగ్ గ్యాంగ్‌లోని కీలక సభ్యుడు సబిత్. ఇరాన్ నుండి కొచ్చి రాగా విమానాశ్రయంలో పట్టుకున్నారు అధికారులు. ఇప్పటికే బెంగళూరు, హైదరాబాద్ కు చెందిన దాదాపు 40 మంది యువకులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నీలను విక్రయించింది ఈ గ్యాంగ్. అయితే ఇరాన్‌లో రక్త సంబంధీకులు కాకుండా ఎవరైనా అవయవ దానం చేసే అవకాశం ఉంది. ఇందుకోసం ఆ దేశం ప్రత్యేక చట్టం కూడా చేసింది. దీన్నే ఆసరా చేసుకున్న ఈ గ్యాంగ్, ఆ ప్లేస్‌ను ఎంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. 20 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన గ్యాంగ్, చివరకు ఎంతో కొంత చేతిలో పెట్టి చేతులు దులుపుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఓ యువకుడు మరణించడంతో ఈ వ్యవహారం మొత్తం తెరపైకి వచ్చింది. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సబిత్ ను అరెస్ట్ చేసి కీలక విషయాలు సేకరించినట్లు తెలుస్తోంది. అయితే ఈ గ్యాంగ్ లో హైదరాబాద్ కు చెందిన ఓ వైద్యుడు, మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సబిత్ కన్ఫెషన్ ఇచ్చినట్లు సమాచారం.

# చిత్తూరు... బెట్టింగ్ జోరు...

తిరుపతి, మే 25 ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బెట్టింగ్ జెట్ స్పీడ్?ను అందుకుంది. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు మాజీ సీఎం కిరణ్, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా ఇలా ప్రముఖులు బరిలో ఉన్న చిత్తూరు జిల్లాలో పలు రకాల పందాలు కొనసాగుతున్నాయి. కుప్పంలో లక్ష ఓట్ల టిడిపి టార్గెట్ నుంచి గెలుపు ఓటములపై కూడా రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగులు నడుస్తున్నాయి. మరోవైపు పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి, నగరిలో మంత్రి ఆర్కే రోజాల గెలుపు ఓటములపైనా మెజారిటీలు లెక్కలేసుకుంటున్న పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున బెట్టింగులకు తెర తీశారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది.. చిత్తూరు జిల్లాలో ఏ పార్టీ పైచెయ్యి సాధిస్తుందన్న పందాలు కూడా నడుస్తున్నాయి.ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి కుప్పం, పుంగనూరు, చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు, నగరి, శ్రీకాళహస్తి అసెంబ్లీ సెగ్మెంట్ లనే ఎక్కువగా గెలుపోటములపై పందాలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ ఏది, ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయన్న దానిపైనే కాకుండా కుప్పంలో చంద్రబాబు సాధించబోయే మెజారిటీ, ఆయన గెలుపు ఓటమిపైనా పందాలు నడుస్తున్నాయి. రాజంపేట పార్లమెంటు స్థానంపై కూడా జోరుగా పందెం రాయుళ్లు బెట్టింగ్?లు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి నుంచి మాత్రమే జనసేన బరిలో నిలిచింది. దీంతో గ్లాసు గుర్తు గెలుస్తుందా లేదా అన్న దానిపైన బెట్టింగ్?లు కూడా పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుపై వైసీపీ నుంచి భూమన కరుణాకర్ రెడ్డి తనయుడు అభినయ రెడ్డి తొలిసారి అదృష్టాన్ని పరీక్షించుకుండగా హోరాహోరీ పోరు నడిచింది.రెండు పార్టీల నేతల్లో విజయంపై ఎవరి ధీమా వారిదిగానే ఉంది. తిరుపతి అసెంబ్లీలో పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలం అంటే తమకు అనుకూలమన్న ధీమా రెండు పార్టీలోనే ఉంది. దీంతో టెంపుల్ సిటీలో బెట్టింగ్ జోరుగానే నడుస్తోంది. ఇక పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లు కేసులతో అట్టుడికిన చంద్రగిరిపై బెట్టింగ్ రాయుళ్లకు పెద్ద అంచనాలే ఉన్నాయి. ఉత్కంఠ భరితమైన పోరు చంద్రగిరిలో కనిపిస్తోంది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి వైసీపీ నుంచి బరిలో నిలవగా, టిడిపి తరఫున పులివర్తి నాని పోటీ లో నిలబడగా హోరాహోరీగా పోలింగ్ కొనసాగింది. చంద్రగిరి ఫలితం జిల్లా అంతట ఆసక్తి కలిగిస్తుండగా చంద్రగిరిలో గెలుపోటములపై జోరుగా బెట్టింగ్ నడుస్తోంది.ఇక నగరి నియోజకవర్గ విషయంలోనూ ఇదే తరహాలో పందాలు కొనసాగుతున్నాయి. మరోసారి గెలిచి రోజా ఇక్కడ హ్యాట్రిక్ కొడుతుందని ఆ పార్టీ నేతలు ధీమాగా ఉంటే రోజాకు ఘోర ఓటమి తప్పదని టిడిపి గట్టిగా చెబుతోంది. దీంతో నగరి రిజల్ట్?పై కూడా బెట్టింగ్?లు స్థానికంగానే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా కొనసాగుతున్నాయి. ఇక రాజంపేట పార్లమెంటు స్థానంపై కూడా ఇదే తరహా బెట్టింగ్ వ్యవహారం నడుస్తోంది. వైసిపి నుంచి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హ్యాట్రిక్ కోసం పోటీ చేయగా పెద్దిరెడ్డి ఫ్యామిలీ టార్గెట్?గా కూటమి నుంచి మాజీ సీఎం కిరణ్ బరిలో దిగారు. బిజెపి నుంచి మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బరిలో ఉండడంతో హోరాహోరీగా పోటీ కొనసాగింది. రాజంపేట పార్లమెంట్ స్థానం గెలుపోటములపై కూడా జోరుగా బెట్టింగులు నడుస్తున్నాయి.అయితే బెట్టింగ్?ల జోరుకు కళ్లెం వేయాల్సిన పోలీసు యంత్రాంగం బెట్టింగ్?లు, ఇందుకు సంబంధించిన యాప్?లపై నిఘా పెట్టామని చెబుతోంది. అయితే బెట్టింగ్ మూలాలను, ముఠాలను కట్టడి చేయలేకపోతుందటంతో కోట్లాది రూపాయల బెట్టింగులు కొరసాగుతున్నాయి. ఇక ఎన్నికల ఫలితాలు కోసం ఎదురుచూస్తున్న బెట్టింగ్ ముఠాలు ఈవీఎంలపై ఆశలు పెట్టుకున్నాయి. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎదురుచూస్తున్నాయి.

# విజయవాడ నుంచి జెడ్డాకు...

విజయవాడ, మే 25 ఆంధ్రప్రదేశ్ నుండి 2024లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమశాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లను చేపట్టింది.కేసరపల్లి గ్రామంలోని ఈద్గా మసీదు ప్రాంగణంలో యాత్రికులకు బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మైనారిటీ సంక్షేమశాఖ ఏర్పాట్లు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు జారీ చేసింది.హజ్ క్యాంప్ ను విజయవంతం చేయటానికి అవసరమైన అన్నిరకాల చర్యలు చేపట్టినట్లు వివరించారు. హజ్ యాత్రికులు యాత్రను సౌకర్యవంతంగా చేయడానికి అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ అధికారులు యాత్రికులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే చేపట్టారు.హజ్ యాత్రకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల యాత్రికులను మూడు ఫ్లయిట్ లలో టిక్కెట్లు కేటాయించారు. హజ్ యాత్రకు వెళ్లే వారితో మొదటి ఫ్లయిట్ మే 27న బయలుదేరుతుంది. రెండవ ఫ్లైట్ మే 28న, మూడవ ఫ్లైట్ మే 29న గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి సౌదీ అరేబియాలోని జెడ్డా విమానాశ్రయానికి చేరుతాయి.యాత్రకు వెళ్లే యాత్రికులకు, వారి ప్రయాణ వివరాలను, హజ్ క్యాంప్‌లో రిపోర్టింగ్ చేయాల్సిన సమయాలను వాట్సాప్ ద్వారా పంపినట్టు అధికారులు తెలిపారు. హజ్ క్యాంప్‌ను గన్నవరం జీఎస్టీ రోడ్డులో ఉన్న ఈద్గా జామ మసీదులో నిర్వహిస్తున్నట్టు వివరించారు.హజ్ వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం 1800-4257873 టోల్ ఫ్రీ నెంబర్ ను కేటాయించామని, యాత్రికులు ఏదైనా సమాచారం కావలన్నా, టోల్ ఫ్రీ నెంబర్ లేదా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ వెబ్ సైటు / వెబ్‌సైట్‌లో సందర్శించాలని సూచించారు. ఈ ఏడాది హజ్ యాత్ర కోసం దాదాపు 2900మంది ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, హజ్ యాత్రకు ప్రభుత్వం పూర్తిస్థాయి ఏర్పాట్లను చేసిందని, జెడ్డా వెళ్లే యాత్రికులు, బయట వ్యక్తుల సహాయ సహకారాలు ఆశించకుండా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్ సదుపాయాన్ని వినియోగించుకుని తమ యాత్రను విజయవంతం చేసుకోవాలని సూచించారు. హజ్ యాత్రకు వెళ్లే వారిని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలవడంపై కూడా ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని సూచించారు.

# నగరిలో ఏం జరుగుతోంది

తిరుపతి, మే 25 నగిరి లో మంత్రి రోజా చేతులెత్తేశారా? దాదాపు ఓటమి ఖాయమని ఒక అంచనాకు వచ్చారా? అందుకే సైలెంట్ గా ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో నగిరి నుంచి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని రోజా భావించారు. కానీ సొంత పార్టీ శ్రేణులనుంచి ఆమెకు సహాయం అందలేదు. పోలింగ్ నాడే ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. తన గెలుపు కంటే.. ఓటమికి సొంత పార్టీ నేతలు ప్రయత్నాలు చేశారన్నది ఆమె నుంచి వచ్చిన ఆరోపణ.అయితే ఇప్పుడు రోజా సైలెంట్ కావడం.. ప్రైవేటు ప్రాజెక్టుల శంకుస్థాపన టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ చేయడం.. హాట్ టాపిక్ గా మారింది.మంత్రి రోజాకు మరోసారి టికెట్ ఇవ్వద్దని సొంత పార్టీ నేతలే జగన్ ను కోరారు. కానీ విభేదాలు సమసిపోతాయని జగన్ భావించారు. రోజాకు టిక్కెట్ కేటాయించారు. అయితే ఆమె అసమ్మతి నేతలతో ఎటువంటి సర్దుబాటు చేసుకోలేదు. వారిని కలుపు కెళ్లే ప్రయత్నం చేయలేదు. ఏం చేసుకుంటారు చేసుకోండి అన్నట్టు వ్యవహరించారు. తీరా పోలింగ్ సమయానికి ఆమెకు తత్వం బోధపడింది. పార్టీ శ్రేణుల నుంచి పూర్తిగా సహాయ నిరాకరణ ఎదురైంది. దీంతో పోలింగ్ నాడు మధ్యాహ్నం ఆమె సొంత పార్టీ శ్రేణులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరోక్షంగా ఓటమిని అంగీకరించారు అన్న కామెంట్స్ కూడా ప్రారంభమయ్యాయి.మరోవైపు టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే అయిపోయారన్న రేంజ్ లో ప్రచారం ప్రారంభమైంది. ఓ జిమ్ ప్రారంభోత్సవం సందర్భంగా నగిరి పట్టణం వ్యాప్తంగా ఫ్లెక్సీలు వెలిశాయి. అందులో కాబోయే ఎమ్మెల్యే అంటూ గాలి భాను ప్రకాష్ ను పేర్కొన్నారు. అయితే నగిరిలో చీమ చిటుక్కుమన్న రోజా స్పందించేవారు. అటువంటిది ఇంకా గెలుపొందకుండానే గాలి భాను ప్రకాష్ ను ఎమ్మెల్యేగా పేర్కొనడంపై ఆమె స్పందించలేదు. ఆమెకు ఓడిపోతానన్న సమాచారమైనా ఉండాలి. లేకుంటే ఫలితాలు వచ్చిన తరువాత చూసుకుందాంలే అన్న నిర్ణయానికి వచ్చైనా ఉండాలి. మొత్తానికైతే నగిరి లో రోజా వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

# టీడీపీలో ఖుషీ...

విశాఖపట్టణం, మే 25 సాధారణంగా ఎన్నికల అన్నాక గెలుపోటములు ఉంటాయి. అయితే ఓడిపోయినప్పుడు మాత్రం ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం.. ప్రతిపక్షంగా తమ పాత్ర పోషిస్తాం అన్న ప్రకటన చేస్తారు. అయితే పోలింగ్ తర్వాత, కౌంటింగ్ కు ముందు వచ్చే ప్రకటనలు బట్టి గెలుపోటములపై ఒక నిర్ణయానికి రావచ్చు. గత ఎన్నికల సమయంలో పోలింగ్లో అవకతవకలు జరిగాయని.. రిగ్గింగులు చేశారని.. రీ పోలింగ్ నిర్వహించాలని అప్పటి అధికారపక్షం టిడిపి నుంచి డిమాండ్లు వచ్చాయి. ఎలక్షన్ కమిషన్ కు వినతులు వెల్లువెత్తాయి. న్యాయస్థానాన్ని ఆశ్రయించే వరకు పరిస్థితి వచ్చింది. కానీ ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఓటమి సాకుల కోసమే అప్పట్లో టిడిపి అలా చేసిందని వైసిపి ఎంజాయ్ చేసింది. కానీ ఈ ఎన్నికల్లో సీన్ రివర్స్ అవుతోంది. ఎన్నికల్లో అవకతవకలపై వైసీపీ గగ్గోలు పెడుతోంది. టిడిపి ఎంజాయ్ చేస్తోంది.మాచర్లలో రిగ్గింగ్ జరిగిందని.. దానికి అడ్డుకట్ట వేసేందుకే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రయత్నించారని.. అందులో భాగంగానే ఈవీఎంలను ధ్వంసం చేశారని వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు పోస్టులు పెట్టారు. వైరల్ చేశారు. ఇక పిన్నెల్లికి ముందస్తు బెయిల్ లభించడంతో.. అప్పటివరకు దాక్కున్న వైసీపీ నేతలు ఈసీకి ఫిర్యాదులు చేశారు. మాచర్ల నియోజకవర్గంలో రిగ్గింగ్లు జరిగాయని.. రీపోలింగ్ నిర్వహించాలని కోరారు. దీంతో టిడిపి నేతలు ఖుషి అవుతున్నారు. వైసీపీ నేతలు ఓటమిని ఒప్పుకున్నట్టు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సత్తెనపల్లిలో చాలా కేంద్రాల్లో టిడిపి రిగ్గింగ్ చేసిందని సాక్షాత్ రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. అందుకే అక్కడ రీపోలింగ్ నిర్వహించాలని ఈసీ ని కోరారు. అంతటితో ఆగకుండా హైకోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన కోర్టు పిటీషన్ ను కొట్టివేసింది. నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ అయితే.. విదేశాల నుంచి సాక్షి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అవకతవకలపై ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని కూడా అదే తరహా ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా యాక్టివ్ నాయకులంతా ఇదే తరహా మాటలు చెబుతుండడంతో.. ఓటమి సాకులు అంటూ టిడిపి ఖుషి అవుతోంది.మనదేశంలో వ్యవస్థలు ఎంత బలహీనమో.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎపిసోడ్ ఒక బలమైన ఉదాహరణ. పోలింగ్ నాడు జరిగిన విధ్వంసం.. తరువాత కూడా కొనసాగింది. దీనిపై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదులు వెళ్లాయి. ఈసీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తో పాటు ఆయన సోదరుడిని హౌస్ అరెస్టు చేయాలని ఆదేశించింది. కానీ హౌస్ అరెస్ట్ నుంచి ఎమ్మెల్యే సోదరులు తప్పించుకున్నారు. అంటే వ్యవస్థ వారికి సహకరించినట్టే కదా. ఇప్పుడు ఏకంగా ఓ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వంసం చేసినట్లు వీడియో బయటకు వచ్చింది. అల్లర్ల పై ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో భాగంగా ఆ వీడియోలు బయటకు వచ్చాయి. తక్షణం అరెస్టు చేయాలన్న ఈసీ ఆదేశాలు సైతం అమలు చేయడంలో వ్యవస్థ లోపాలు బయటపడ్డాయి. అదిగో అరెస్ట్.. ఇదిగో అరెస్ట్ అంటూ కాలయాపన జరిగింది. చివరకు పిన్నెల్లి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ దక్కించుకునే వరకు సహకారం అందింది.పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎక్కడ ఉన్నారు అడిగితే అధికారులకు తెలియదు. ఆయన కదలికలు తెలియవు. ఒక ఎస్పీతోపాటు ఎనిమిది మంది డిఎస్పీల పర్యవేక్షణలో 8 బృందాలు పిన్నెల్లి గురించి తిరిగినా పట్టుబడలేదంటే.. వ్యవస్థల పరంగా ఆయనకు ఎంతలా సహకారం అందిందో అర్థమవుతోంది. కానీపిన్నెల్లి లోపలకు బలవంతంగా దూరి విధ్వంసానికి పాల్పడినందుకు.. అక్కడ పోలింగ్ ఆఫీసర్ను, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ ను సస్పెండ్ చేశారు. అలా తమ ఆగ్రహాన్ని వారిపై చూపించగలిగారు.అంతకంటే వారు ఏం చేయగలరు. గత ఐదేళ్లుగా మాచర్లలో పిన్నెల్లి రౌడీలా వ్యవహరించారు. ఇప్పుడు పరారైన ఖైదీగా మారారు.వ్యవస్థలే కాదు అధికార పార్టీ సైతం పిన్నెల్లికి అండగా నిలిచింది. అసలు ఆ వీడియో తీసింది ఎవరు? బయట పెట్టింది ఎవరు? అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అది ఫేక్ అని తేల్చేస్తున్నారు. అంతటితో ఆగకుండా టిడిపి నేతలు ధ్వంసం చేసిన ఈవీఎంల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. అంటే పది రోజుల తరువాత.. పిన్నెల్లి విధ్వంస ఘటన బయటపడిన తరువాత.. వైసీపీ నేతలు ఈ సరికొత్త సందేహాలను బయటపెడుతున్నారంటే వారి మానసిక స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దొంగే దొంగ అన్నట్టు వారి వ్యవహార శైలి ఉంది. విధ్వంసానికి పాల్పడిన పిన్నెల్లి ఎక్కడ అంటే అధికారులు సమాధానం చెప్పడం లేదు. కానీ ఆ పోలింగ్ కేంద్రానికి బాధ్యత వహించిన సిబ్బందిపై చర్యలకు వెనుకడుగు వేయలేదు. ఇక్కడే తెలిసిపోతోంది అసలు సిసలు విషయం.

# గొడవలతో పరువు పాయె


విజయవాడ, మే 25ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఏపీకి మంచి పేరు ఉంది. సౌమ్యమైన రాష్ట్రంగా గుర్తింపు ఉంది. కానీ గత ఐదు సంవత్సరాలుగా జరిగిన పరిణామాలు అపఖ్యాతిని మూటగట్టుకునేలా ఉన్నాయి. ఎన్నికలకు ముందు, ఎన్నికల తరువాత జరిగిన ఘటనలతో.. ఏపీ ఉత్తరాది రాష్ట్రాల జాబితాలో చేరిపోయింది. పాపం కరోనా సమయంలో మాస్కులు అడిగిన పాపానికి ఓ డాక్టర్ను ఎలా శిక్షించారో అందరికీ తెలిసిన విషయమే. తన అక్కను వేధిస్తున్నారని అడిగిన పాపానికి పదో తరగతి చదువుతున్న బాలుడిని యాసిడ్ చంపారు. తన కారు డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేశారు ఓ ప్రజా ప్రతినిధి. విపక్షాలు ఆరోపించినట్టు కాదు కానీ.. చాలా రకాల సాక్షాలు సామాన్య జనాలకు సైతం కనిపిస్తున్నాయి. అందుకే జగన్ సర్కార్ ఇంత ప్రజావ్యతిరేకత మూటగట్టుకుంది. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసినా.. ప్రజాభిమానాన్ని పొందలేకపోయింది.పోలింగ్ నాడు, పోలింగ్ కు ముందు ఎన్ని రకాల విధ్వంసాలు జరగాలో.. అంతలా జరిగాయి. కౌంటింగ్ తర్వాత కూడా ఇది కొనసాగుతాయి అని కేంద్ర నిఘా సంస్థలు హెచ్చరించాయి. అదే సమయంలో పోలింగ్ నాడు వైసీపీ నేతల విధ్వంసకాండ కు సంబంధించి వీడియోలు బయటపడుతున్నాయి. ఎన్నెన్నో ఘోరాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా కేంద్ర హోం శాఖ.. ఏపీ పోలీస్ శాఖకు ప్రత్యేక లేఖ రాసి సంజాయిషీ అడగడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ విజయవాడ వచ్చిన సంగతి తెలిసిందే. చంద్రబాబు పవన్ తో కలిసి విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించారు. రెడ్ ఫ్లయింగ్ జోన్ గా ప్రధాని పర్యటన ఉంటుంది. కానీ ర్యాలీ ప్రారంభించడానికి ముందే ఆకాశంలో ఒక డ్రోన్ ఎగిరింది. అది ఏపీ పోలీస్ శాఖ పంపినదిగా తేలింది. వెంటనే ప్రధాని భద్రత సిబ్బంది దానిని నిర్వీర్యం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ర్యాలీ సాగుతుండగానే మరో డ్రోన్ ఆకాశంలో తిరగడంతో భద్రత సిబ్బంది అలర్ట్ అయ్యారు. అది కూడా ఏపీ పోలీస్ శాఖ దేనిని తేలింది.

# ఉత్తరాంధ్రపై భారీ ఆశలు

శ్రీకాకుళం, మే 25,ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు పూర్తయినా పార్టీ నేతలు ఇంకా పోస్టుమార్టం చేసుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి నివేదికలు తెప్పించుకుని పోలింగ్ ఎవరికి అనుకూలంగా జరిగిందన్న దానిపై ఒక స్టడీ చేస్తున్నారు. పోలింగ్ కు, ఫలితాల వెల్లడవడానికి ఇరవై రోజులు సమయం ఉండటంతో లెక్కలతో కాలక్షేపం చేస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే సీట్లు పెరుగుతాయా? తగ్గుతాయా? ఈ ప్రాంతంలో ఏ అంశాలు ప్రభావితం చేశాయి? పోలింగ్ శాతం పెరగడానికి కారణాలేంటి? ఓటర్ల మూడ్ ఎలా ఉంది? ఒకవైపే ఉన్నారా? అందుకు కారణాలు ఏంటి? అన్న దానిపై ప్రధానపార్టీలైన టీడీపీ, వైసీపీలు ఇంకా కసరత్తులు చేస్తూనే ఉన్నాయి.ఎక్కువ స్థానాలు.... అయితే ఉత్తరాంధ్రలో ఈసారి ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వస్తాయన్న అంచనాలు మాత్రం రెండు పార్టీల నుంచి కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులు. వారు తమకు మంచి చేసిన వారిని ఎన్నడూ మరచి పోరు అన్నది ఎప్పటి నుంచో వినిపిస్తున్న మాట. వాళ్లు ఎప్పుడూ గొంతెమ్మ కోర్కెలు కోరుకోరంటారు. తమకు ఉన్నదాంట్లో తిని బతికే వాళ్లుగా వారిని అందరూ భావిస్తారు. అందుకే ఉత్తరాంధ్రలో మిగిలిన ప్రాంతాల నుంచి వెళ్లిన వాళ్లే పెత్తనం చేస్తున్నా వాళ్లు మాత్రం పట్టించుకోరు. రాజకీయంగా కావచ్చు. వ్యాపార పరంగా కావచ్చు. ఉత్తరాంధ్ర ప్రజలు అందరినీ అక్కున చేర్చుకుంటారన్న నానుడితో అక్కడకు అనేకమంది చేరి ఇప్పుడు ఎవరికీ అందనంత స్థాయిలో ఉన్నవాళ్లకు కొదవలేదు. ఎక్కడి నుంచి వచ్చారని కాదు.. వాళ్లు గుర్తులను చూసి ఓటు వేసే రకం అంటారు. అంత మనసున్నోళ్లు.ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఈసారి తమకు ఎక్కువ స్థానాలు వస్తాయని టీడీపీ భావిస్తుంది. ఉత్తరాంధ్ర ఎప్పుడూ టీడీపీకి కంచుకోట. ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన నాటి నుంచి ఉత్తరాంధ్రలో టీడీపీకి పట్టున్న స్థానాలు చాలా ఉన్నాయి. అయితే పార్టీ చంద్రబాబు చేతుల్లోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఉత్తరాంధ్రలో బలమైన సామాజికవర్గానికి చెందిన నేతలతో పాటు సీనియర్ నేతలు కూడా ఉండటం ఇక్కడ తమకు కలసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో గత ఎన్నికల్లో రెండు సెగ్మెంట్లలో మాత్రమే టీడీపీ గెలిచింది. అయితే ఈసారి వాటి సంఖ్య మరింతగా పెరుగుతాయని అంచనా వేస్తుంది. విజయనగరం జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కానీ ఈసారి అక్కడ ఖచ్చితంగా కొన్ని స్థానాలను సాధిస్తామని నమ్మకంతోఉంది. ఇక విశాఖపట్నంలో గత ఎన్నికల్లో నాలుగు స్థానాలకే పరిమితమైన తాము ఈసారి అత్యధిక స్థానాల్లో విజయ దుందుభి మోగించడం ఖాయమని చెబుతుంది. అధికార వైసీ?పీ విషయానికి వచ్చేసరికి విశాఖపట్నాన్ని పరిపాలన రాజధానిగా చేస్తామని ప్రకటించడంతో అక్కడ రియల్ బూమ్ వచ్చిందంటున్నారు. ఆ ప్రకటన ఇటు విశాఖ నుంచి శ్రీకాకుళం వరకూ భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయని, దీంతో ఈసారి గతం కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెబుతుంది. మరోవైపు పథకాలు కూడా పనిచేశాయని, మహిళలు అత్యధికంగా ఓటింగ్ కు రావడంతో తమకు అత్యధిక స్థానాలు వస్తాయని నమ్మకంగా ఉంది. తాము ఓడిపోతామనుకున్న నియోజకవర్గాల్లోనూ టఫ్ ఫైట్ ఇవ్వడాన్ని ఉదాహరణగా చూపుతుంది. మూడు జిల్లాల్లో ఈసారి కూడా తమదే పైచేయి అని అంటుంది. అందుకని తమకు ఏ విధమైన ఢోకా లేదని, ఉత్తరాంధ్రలో మరోసారి వేవ్ తమవైపే ఉందని ఫ్యాన్ పార్టీ నేతలు నమ్ముతున్నారు. మరి ఎవరి అభిప్రాయాలు వారివి. జనం మాత్రం ఎవరికి ఓటు వేశారన్నది మాత్రం జూన్ 4వ తేదీ వరకూ సస్పెన్స్

# పాపం.... కన్నా...

గుంటూరు, మే 25, న్నా లక్ష్మీనారాయణను సత్తెనపల్లికే పరిమితం చేశారు. లేదా ఆయనే అక్కడి నుంచి బయటకు వచ్చేందుకు ఇషటపడ లేదా అన్నది ఇప్పుడు కాపు సామాజికవర్గంలో చర్చ జరుగుతుంది. కన్నా లక్ష్మీనారాయణ సీనియర్ నేత. కాంగ్రెస్ లో సుదీర్ఘకాలం ఆయన ప్రయాణం సాగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆయన మంత్రిగా ఎక్కువ కాలం పనిచేశారు. గుంటూరు రాజకీయాలను శాసించారు. ఆయన గుంటూరు జిల్లాకే పరిమితమైన నేత కాదు. రాష్ట్ర స్థాయినేతగా గుర్తింపు పొందారు. కాంగ్రెస్ లో ఉన్నంత వరకూ కాపు సామాజికవర్గానికి ఆయన బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేవారు. ఆయనకు ఆ సామాజికవర్గంలో మంచి పట్టుంది. కన్నా లక్ష్మీనారాయణను గుంటూరు వాసిగానే చూడరు. ఆయనను కాపు సామాజికవర్గంలో ఫైర్ బ్రాండ్ నేతగా చూస్తుంటారు. . కన్నా లక్ష్మీనారాయణకు కాపు సామాజికవర్గంలో మంచి పేరుంది. ఆయన చుట్టూ ఉన్న నేతలు కూడా వారే ఎక్కువ. ఆయనకు కులం ముద్ర వేయడం కరెక్ట్ కాకపోవచ్చు కానీ.. ఆ సామాజికవర్గంలో మంచి పట్టున్న నేతగా ముద్రపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత ఆయన వరసగా పార్టీలు మారిపోయారు. తొలుత వైసీపీలో చేరాలని భావించారు. కానీ



2019 సమయంలో చివరి నిమిషంలో మనసు మార్చుకుని కాంగ్రెస్ భారతీయ జనతా పార్టీలో చేరిపోయారు. చేరిపోవడమే తరువాయి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అయితే ఆ ఎన్నికల్లో రాష్ట్రమంతటా పర్యటించి పార్టీ కోసం గట్టిగానే శ్రమించారు. అయినా నోటా కంటే ఎక్కువ ఓట్లు రాలేదు. ఆయన నరసరావుపేట పార్లమెంటు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీజేపీలో మంచి పదవిని ఆశించారు. కానీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినా కూడా బీజేపీ కన్నా లక్ష్మీనారాయణను పట్టించుకోలేదు. పోగా.. రెండేళ్లు పూర్తయిన తర్వాత ఆయనను పార్టీ అధ్యక్ష పదవి నుంచి పక్కకు తప్పించి సోము వీర్రాజుకు అప్పగించింది. అంతకుముందు జనసేన బీజేపీతో పొత్తుకు కూడా కన్నా లక్ష్మీనారాయణ సహకరించారు. తర్వాత బీజేపీలో ఇమడలేక టీడీపీలో చేరిపోయారు. జనసేనలో చేరతారని భావించినా చివరి నిమిషంలో తన చిరకాల ప్రత్యర్థి చంద్రబాబు చెంతకు చేరారన్న విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ ఆయన అందులోనే కొంత లాభం ఉంటుందని భావించారు. అయితే ఆయన నమ్మకం వమ్ముకాలేదు. కన్నా లక్ష్మీనారాయణకు కీలకమైన సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించడం కాకుండా.. ఏకంగా ఆయనకే టిక్కెట్ ను కేటాయించారు. అయితే సత్తెనపల్లిలో తొలుత కన్నా లక్ష్మీనారాయణ గెలుపు నల్లేరు మీద నడకే అనుకున్నారు.

# కౌంటింగ్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

## గోస్పాడు ఎస్ఐ నాగార్జున రెడ్డి పై చర్యలు చేపట్టాలి

### సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 25- గోస్పాడు మండలంలో ఒక పార్టీకి అనుకూలంగా వారు చెప్పిందే వేదంలా పనిచేస్తున్న గోస్పాడు ఎస్సై నాగార్జున రెడ్డి పై జిల్లా ఎన్నికల అధికారి.జిల్లా పోలీసు అధికారులు చట్టపరమైన చర్య చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్.ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గోస్పాడు మండలం పసురుపాడు గ్రామానికి చెందిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్. జిలానిపై అదే గ్రామానికి చెందిన వైయుస్సార్ పార్టీ నాయుకుడు. ఆళ్లగడ్డ.అమరలింగేశ్వర్ రెడ్డి 21-5 -2024 తేదీన తాగి వైసిపి పార్టీకి ఓటు వేయలేదు బెదిరించి దౌర్జన్యానికి దిగితే దానిపై వ్రాతపూర్వకంగా పోలీస్ స్టేషన్లో 21-5-2024 వ తేదీ ఫిర్యాదిస్తే 25-5-2024 వతేదీ నేటి వరకు కనీసం ఫిర్యాదుదారుని తో మాట్లాడము గాని ఆ గ్రామంలో జరిగిన సంఘటనపై విచారణకు గాని జరపక పోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర సిపిఐ పార్టీ దృష్టికి గోస్పాడు మండలం పసుర పాడు లో జరిగిన సంఘటన తీసుకుపోవడం జరిగిందని సోమవారం నాడు రాష్ట్ర ఎన్నికల అధికారికి నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి గారి జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకొని పోయేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

### ప్రసాద రావు మండల వ్యవసాయాధికారి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 25-ఖరీఫ్ సీజన్లోభాగంగా పత్తి పంట సాగు చేసే రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలనినంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాద రావు సూచించారు. శనివారం జనార్థన్ రెడ్డి సీడ్స్. ధన లక్ష్మి అగ్రొటెక్. నాగ ఆగ్రో టెక్ యందు తనిఖీలు చేశి నమూనాలను ప్రయోగ శాలకు పంపించామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లైసెన్సు కలిగినడీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి,విధిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులు, విత్తనాలసంచులుభద్రపరచాలని పేర్కొన్నారు. లేని పక్షంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోతే వ్యవసాయశాఖ చర్యలు తీసుకోలేదని తెలిపారు.గ్రామాల్లో విడిగా విత్తనాలు విక్రయిస్తే కొనుగోలు చేయవద్దని, అలాంటి వివరాలు తమదృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ట్రేడ్ లైసెన్స్ లను రెన్యువల్ చేసుకోండి

### అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 25-నంద్యాల పట్టణంలో ప్రజారోగ్య విభాగము వర్తక వాణిజ్య వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ లను రెన్యువల్ చేసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం లో అసిస్టెంట్ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. వర్తకులు వ్యాపారులు మీ యొక్క ట్రేడ్ లైసెన్స్ రుసుములను సకాలంలో చెల్లించాలన్నారు . ట్రేడ్ లైసెన్స్ లను సకాలంలో రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు . స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటల్స్ ప్రతి సంవత్సరము నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ . శానిటేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు . అలాగే కొత్త వ్యాపారం ప్రారంభించిన వారు మునిసిపాలిటీ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అదికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు ట్రేడ్ లైసెన్స్ లేని యడల చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు .



**ప్రతి మండల హెడ్ క్వార్టర్స్ లో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అందుబాటులో ఉండాలి...**
**కౌంటింగ్ నియమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించే సమావేశాలను నిర్వహించండి...జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన**





కర్నూలు . విభారే న్యూస్ ) మే 25, సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జూన్ 4 వ తేది రాయలసీమ యూనివర్సిటీలో బందోబస్తు కొరకు రూపొందించుకున్న ప్రణాళికలను పక్కాగా అమలు చేయడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా భద్రతా ప్రణాళిక అమలుపై పోలీస్, సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని అందుకు నిరంతరం శాంతిభద్రతల కొరకు శ్రమించిన జిల్లా ఎస్పీ కి, పోలీస్ అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అదే విధంగా కౌంటింగ్ వరకు విధులు మరింత బాధ్యతతో నిర్వర్తించి జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కర్నూలు జిల్లా చుట్టుపక్కల సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని, బందోబస్తు కొరకు ఏ విధంగా అయితే ప్రణాళికలు రూపొందించుకున్నారో వాటిని పక్కాగా అమలు చేయడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కౌంటింగ్ విధులకు కేటాయించిన సిబ్బంది యొక్క వివరాలు, ఫోటోలను పోలీస్ అధికారులకు ఇవ్వాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, సంబంధిత కౌంటింగ్ సిబ్బంది ఫోటోలను చూసి పోలీస్ సిబ్బంది వారిని గుర్తుపట్టడానికి సులువుగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. బందోబస్తుకు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది అందరిని కలెక్టరేట్ నుండి ఉదయం 5 గంటలకు వాహనంలోనే రాయలసీమ యూనివర్సిటీ వద్దకు తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అభ్యర్థులు కూడా వారు నియమించుకోవాలనుకుంటున్న ఏజెంట్ల వివరాలను మే 31వ తేది లోపు ఇవ్వాలని, వారికి ఫోటో ఐడెంటిటీ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి పార్కింగ్ ప్రదేశం వద్ద ఏజెంట్ ఐడెంటిఫికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కౌంటింగ్ రోజున అభ్యర్థులు నియమించుకున్న ఏజెంట్లు వస్తున్నారా ? ఇతరులు వస్తున్నారా? అనే విషయాన్ని సంబంధిత కౌంటర్ వద్ద రిటర్నింగ్ అధికారులు పరిశీలన చేసుకోవడంతో పాటు వారికి ఇచ్చిన ఫార్మ్ అని తీసుకొని వచ్చారో లేదో పరిశీలన చేసుకొని కౌంటింగ్ హాల్ లోకి అనుమతించడం జరుగుతుందని, అదేవిధంగా మండల హెడ్ క్వార్టర్స్ లో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అందుబాటులో ఉండాలని కౌంటింగ్ విధులకు సిబ్బందిని కేటాయించిన అనంతరం మిగిలి పోయిన వారిని ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఉండే విధంగా ప్రొసీడింగ్స్ తయారు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాస్థాయిలో, నియోజకవర్గస్థాయిలో పోటీలో పాల్గొన్న అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, నోడల్ అధికారులు సమన్వయం చేసుకొని కౌంటింగ్ రోజున అభ్యర్థులు ఏమి చేయొచ్చు? ఏమి చేయకూడదు? అనే దాని మీద పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని జూన్ 1 వ తేది లోపు సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్గ వైరం, రాజకీయ ఆధిపత్యం, పోలింగ్ రోజు జరిగిన సంఘటనలు మొదలైన వాటి ఆధారంగా కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లాలో మొత్తం 188 సున్నితమైన గ్రామాలు, ప్రాంతాలను గుర్తించారని, కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టాటిక్ పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. కర్నూలులోని రాయలసీమ యూనివర్శిటీ కౌంటింగ్ హాల్‌కి ఎంట్రీ అయ్యేందుకు గాను కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ పట్టణాలకు సంబంధించిన ముఖ్యమైన జంక్షన్‌లలో 31 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని సున్నితమైన పాకెట్‌లలో సిఐ, ఎస్ఐ నేతృత్వంలో పెట్రోలింగ్ నిర్వహించే విధంగా 57 క్యూఆర్టిలను, 10 నుండి 12 సమస్యాత్మక గ్రామాలను ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ నేతృత్వంలో కవర్ చేసే విధంగా 67 రూట్ మొబైల్ టీమ్ లను, షాడో పార్టీలను ఏర్పాటు చేశామని, లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎదురైనా తరుణంలో 8 టియర్ గ్యాస్ టీమ్‌లను 8 అసెంబ్లీ నియోజకవర్గాలకి పంపడం జరుగుతుందన్నారు. ఎన్నికల పోలింగ్ రోజు ఘటనలు సృష్టించిన కేసుల్లో ఉన్న నిందితులందరిని సి ఆర్ పి సి 41 నోటీస్ లు ఇవ్వడంతో పాటు అరెస్టు చేయడం జరిగిందన్నారు. సున్నిత, సమస్యాత్మక గ్రామాలలో కార్డన్ మరియు సెర్చ్ ఆపరేషన్లు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, లూజ్ పెట్రోల్ ఇవ్వకుండా అన్ని పెట్రోల్ స్టేషన్ లకు నోటీస్ లు కూడా ఇవ్వడం జరిగిందని ఫైర్ క్రాకర్ లు కౌంటింగ్ రోజున అమ్మకుండా ఉండేందుకు ఫైర్ క్రాకర్ గో డౌన్స్ కు నోటీస్ లు ఇవ్వడం జరిగిందన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య ఎదురైన తరుణంలో వెంటనే సి ఆర్ పి సి 41 అమలు చేసేందుకు గాను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అందుబాటులో ఉండాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ప్రతి మండలంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్పీ కి తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ మెయిన్ ఎంట్రెన్స్ గేట్ నుండి, బాయ్స్ హాస్టల్ ఎంట్రెన్స్ నుండి ఎవరిని ఎవరిని పంపిస్తామనే వివరాలను, జంక్షన్ డైవర్షన్ పాయింట్, కట్ ఆఫ్ పాయింట్, ట్రాఫిక్ డైవర్షన్, ప్రి కౌంటింగ్, కౌంటింగ్, పోస్ట్ కౌంటింగ్ రోజున చేస్తున్న భద్రత ఏర్పాట్ల గురించి కలెక్టర్ కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, అదనపు ఎస్పీ నాగబాబు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్నదానం




హిందూపురం మే 25 హిందూపురం పట్టణంలోని శాంతినగర్ ప్రక్కన వున్న త్యాగరాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప ఆధ్వర్యంలో కీర్తిశేషులు నాగశేషుడు జ్ఞాపకార్థం వై.కుళ్లాయమ్మ సౌజన్యంతో కొనసాగుతున్న ఇరవై ఆరవ యేడాది ఉచిత వేసవి బడి విద్యార్థులకు దాతలు స్థానిక మైన్ బజార్‌లోగల రాధా సిల్క్స్ ఎంపోరియం దాసా బదరీనాథ్, దాసా భరద్వాజ్, హోమియోపతి వైద్యులు కీ.శే.డా. నంజిరెడ్డి కుటుంబ సభ్యులు వెంకటమ్మ సంధ్య శనివారం అన్నదానం చేశారు. అదే విధంగారాజ్‌మహాల్‌బంగారువ్యాపారిప్రమోద్ నాథ్ మిఠాయిలు,అరటి పళ్ళు పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు బి. యస్. కుమారి జన్మ దినం వేడుకలు పిల్లల నడుమ నిరాడంబరంగా జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉచిత వేసవి బడి నిర్వాహకులు కె.సాయికళ - కె.మాళప్ప దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలంచే చిత్రలేఖనం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు రవిశంకర్ శిష్యులు శ్రీనివాస రెడ్డి యోగా తరగతులు, ఫిల్మ్ డైరెక్టర్ సాయి అరవింద్ నృత్యాలు, ఎక్స్పర్ట్ కోదండ మాస్టర్ కంప్యూటర్ తరగతులు తర్ఫీదుస్తున్నామన్నారు. అంతే గాక చక్కని దస్తూరి, నీతి కథలు, సామాజిక బాధ్యతలు, భవిష్యత్ కు ఉపయోగపడే విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందిస్తున్నా మ న్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె. మాళప్ప, యోగ మాస్టర్ శ్రీనివాస రెడ్డి, ఫిల్మ్ డైరెక్టర్ సాయిఅరవింద్,కంప్యూటర్ మాస్టర్ కోదండ,ఉపాధ్యాయులుబి. యస్. కుమారి,మమత, సిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ లో రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు

**పోస్టల్ బ్యాలెట్లు భారీగా నమోదవడంతో అధికార పార్టీలో కలవరం**

**గతంలో కంటే ఎక్కువగా నమోదు అయ్యాయని.. ఇది దేశంలో రికార్డు అని చెబుతున్న రాజకీయ పక్షాలు**

అన్ని జిల్లాల నుంచి వచ్చిన తాజా లెక్కలు ప్రకారం 5 లక్షల 39వేల 189 ఓట్లు× ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ వేసి లెక్కించాలనే అంశంపై కూడా నిర్ణయం రాష్ట్రంలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 38,865 పోస్టల్ బ్యాలెట్లు× ఆ తర్వాత స్థానంలో నంద్యాల జిల్లాలో 25,283 పోస్టల్ బ్యాలెట్లు× మూడో స్థానంలో కడప జిల్లాలో 24,918 పోస్టల్ బ్యాలెట్లు× రాష్ట్రంలో అత్యల్పంగా నరసాపురంలో 15,320 పోస్టల్ బ్యాలెట్లు× ఇప్పటికే పోలైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలు రావడంతో ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులు చర్చ× ఒక్కో టేబుల్‌లో ఎన్ని లెక్కించాలనే అంశంపై రిటర్నింగ్ అధికారులకు సమాచారం పంపిన కేంద్ర ఎన్నికల కమిషన్× పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని కోరిన టీడీపీ× మౌఖికంగా అంగీకరించిన రాష్ట్ర సీఈవో ముఖేష్ కుమార్ మీనా

## ఇసుక అక్రమ రవాణా పై మెరుపు దాడులు.:విజయ భాస్కర్, సిఐ,



నందికొట్కూరు రూరల్ సర్కిల్. - - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 25-నంద్యాల జిల్లా ఎస్పీ .రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు గారి సూచనలతో శనివారం నాడు నందికొట్కూరు రూరల్ పరిధిలోని శాతనకోట గ్రామంలోని తుంగభద్ర నది తీరంలో నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ శ్రా.విజయభాస్కర్ సిబ్బంధితో తుంగబద్ర నది తీరంలో దాడులు నిర్వహించారు . ఈ సందర్భంగా ఇసుక తో నిండి ఉన్న 02 టిప్పర్లు, ఇసుకను లోడ్ చేస్తున్న ఒక జేసీబి ని స్వాధీనము చేసుకొని, టిప్పర్ డ్రైవర్లను, వాటి ఓనర్ లు, వీరికి సహకరించిన మరో ఇద్దరి పైమొత్తం ఎనమిదిమంది పై, 02 టిప్పర్లు, ఒక జేసీబి లపై కేసు నమోదు చేసి వాటిని సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడుతూ . ఎవరైనా అశాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చేర్యాలు తీసుకోవడము జరుగుతుందన్నారు.

## పట్టణ ప్రజలకు విజ్ఞప్తి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-మే 25 డోన్ పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు తెలియజేయడమేమనగా శుక్రవారం గాలి వాన వర్ష ప్రభావం వల్ల గాజులదిన్నె ప్రాజెక్ట్ సమీపాన విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో పట్టణమునకు సరఫరాగు తాగునీటిలో అంతరాయం ఏర్పడుతున్నట్లు అధికారులు తెలిపారు పట్టణంలో 25 26 తేదీలలో రెండు రోజులపాటు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ప్రజలంతా సహకరించాలని మునిసిపల్ అధికారులు కోరారు తిరిగి 27 తేదీన మంచినీటి సరఫరా యధావిధిగా ఉంటుందని వారు తెలిపారు



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190